పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

వేములవాడ, మార్చి 12: వేములవాడలోని నందీశ్వర ఫంక్షన్‌హాల్లో వైష్ణవి డిగ్రీ కళాశాల 2011-2014 సంవత్సరాలకు చెందిన డిగ్రీ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ గురువులను శాలువా, మెమొంటోలతో సత్కరించి గౌరవించుకున్నారు. విద్యార్థులు ఆట పాటలతో ఆలరించారు. అతిథిగా హాజరైన కళాశాల కరస్పాండెంట్ ఆయాచితుల జితేందర్‌రావు మాట్లాడుతూ, విద్యార్థులకు సేవ చేయడమే లక్ష్యంగా తన తండ్రి ఆశయాలను సాధిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఇక్కడ కళాశాల డైరెక్టర్లు విష్ణు, శ్రీనివాస్, రాజు, పద్మ, శారద, సీతారాములు, మధు, గంగరాజు ఉన్నారు.

'పది' విద్యార్థులకు రామన్న గిఫ్టు

పరీక్ష సామగ్రిని అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ

తెలంగాణ చౌక్, మార్చి 12: పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా పరీక్ష సామగ్రిని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ పంపిణీ చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్ ఇతర సామగ్రిని బుధవారం అందజేశారు. పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇక్కడ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, గడ్డం లత, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీశ్, నాయకులు అరుణ్ తదితరులున్నారు.

మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో జహంగీర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య నాయకులు

ముస్తాబాద్, మార్చి 12 : అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ముస్తాబాద్‌కు చెందిన మహమ్మద్ జహంగీర్‌ను జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో బుధవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్తాబాద్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, కేటీఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, తిరుపతి నాయక్, ప్రభునాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

వేములవాడ, మార్చి 12: వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ఆర్‌బీఎస్‌కే వైద్యుల ఆధ్వర్యంలో కళ్లద్దాలు అందజేశారు. ఆర్‌బీఎస్‌కే వైద్యుడు డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లను అందజేశామని తెలిపారు. ఇక్కడ వైద్యులు పావని, లహరిక, ప్రధానోపాధ్యాయుడు రాజరత్నం, ఉపాధ్యాయులు కట్ట రవీందర్, మల్లేశం, సలామ్, కోటేశ్వర్, జ్యోతి, స్వరూప, శిరోమణి, ఫార్మసిస్టు గౌస్, ఏఎన్ఎం సౌజన్య తదితరులున్నారు.

అక్రమ కేసులపై కమిషన్‌లో ఫిర్యాదు చేస్తాం

- బాధితులను ఎస్ఐ దుర్భాషలాడారు
- న్యాయం చేసే వరకు పోరాడుతాం
- బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు సురేశ్‌నాయక్

సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్

సిరిసిల్ల టౌన్, మార్చి 12: కులం పేరుతో దూషించిన వ్యక్తులకు అండగా ఉంటూ గిరిజనులపై అక్రమ కేసు పెట్టిన ఎస్ఐపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తామని బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్ అన్నారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్తాబాద్ మండలంలోని సేవాలాల్ తండా గ్రామంలోని గిరిజనులపై కొందరు వ్యక్తులు కులం పేరుతో దూషించి దాడికి యత్నించారని ఆరోపించారు. ఈ మేరకు బాధితులు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. గిరిజనుల ఫిర్యాదును పట్టించుకోకుండా దాడి చేసిన వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు తీసుకుని తమ వారిపై కేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. ముస్తాబాద్ ఎస్ఐ వ్యవహరించిన విధానం తమకు అర్థం కావడంలేదన్నారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేయగా పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేస్తామని తెలిపారన్నారు. బాధ్యులపై చర్యలు తప్పకుండా తీసుకుంటామని చెప్పారని, దీనిపై తమకు భరోసా ఉందన్నారు. తమ వారు తప్పు చేసినట్లయితే శిక్షించాలని, కానీ ఫిర్యాదు చేసి 20 రోజులు గడిచినా పట్టించుకోకపోవడం ప్రశ్నార్థకంగా ఉందన్నారు. తమకు న్యాయం జరగని క్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయిస్తామని అన్నారు. గిరిజనులు కుటుంబాలతో సహా కదిలి వచ్చి చేసిన ఫిర్యాదుపై న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బంజారా సేవాలాల్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భిక్షపతి మాట్లాడుతూ, భూక్యా రవి, ముడావత్‌రెడ్డిని అన్యాయంగా అరెస్ట్ చేసి జైలుకు పంపారని ఆరోపించారు. గిరిజనులపై దాడి జరిగిందని ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు దారులపైనే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి జరిగిన ఘటనపై పూర్తి ఆధారాలు తమకు ఇవ్వకపోతే ఎస్సీ, ఎస్టీ కమిషన్‌తో పాటు, మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామన్నారు. బాధితుల పక్షాన వెళ్లిన సొంత సోదురుడి పట్ల అనుచితంగా ప్రవర్తించారని అన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ జిల్లా విజిలెన్సు మెంబర్ అజ్మీరా తిరుపతినాయక్, జిల్లా నాయకులు అజ్మీరా రాజు నాయక్, మాజీ సర్పంచ్ భూక్యా శంకర్ నాయక్, లకావత్ నర్సింహులునాయక్, భూక్యా ప్రభునాయక్, ముడావత్ నవీన్‌నాయక్, రవినాయక్, భూక్యా దేవలాల్‌నాయక్, అనీల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాలువ తవ్వి సాగునీళ్లివ్వండి

- అప్పటివరకు తమ ఉద్యమం ఆపేదిలేదు
- పెద్దలింగాపూర్‌లో మహిళా రైతుల డిమాండ్
- 12వ రోజు రిలేనిరాహార దీక్షలో పాల్గొని నిరసన

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో చేపట్టిన దీక్షలో కూర్చొన్న మహిళా రైతులు

ఇల్లంతకుంట రూరల్, మార్చి 12: రంగనాయకసాగర్ ఎల్ఎం6 కెనాల్ కిలోమీటర్ మేరకు తవ్వి.. సాగు భూములకు నీళ్లిచ్చే వరకు తమ ఉద్యమం ఆపేదిలేదని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్‌లో కాలువ నిర్మాణం చేపట్టాలని రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష బుధవారం నాటికి 12వ రోజుకు చేరుకున్నది. మహిళా రైతులు రిలే నిరాహార దీక్షలో కూర్చొని, మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు కాలువ పనులు బాగానే నడిచాయని, కాంగ్రెస్ సర్కారు హయాంలో పనులు నిలిపివేశారని.. ఇదేంటని అడిగితే ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. కాలువ నిర్మాణం చేస్తేనే తమ భూములకు సాగు నీళ్లు వస్తాయన్నారు. ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలన్నీ యాసంగి సీజన్‌లో సాగునీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రైతులంటే చిన్నచూపు అని.. పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కిలోమీటర్ మేర కాలువ తవ్వి.. నీళ్లు ఇచ్చే వరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో దాదాపు వంద మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

వెంకన్న ఆస్తుల రక్షణకు చర్యలు

డ్యామేజ్ చార్జెస్ చెల్లించని ఇంటిని సీజ్ చేస్తున్న అధికారులు

సిరిసిల్ల టౌన్, మార్చి 12: సిరిసిల్లలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ ఆస్తుల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ ఎన్ సుప్రియ తెలిపారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్లలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించిన సర్వే నంబర్ 1578లో 40ఏండ్ల క్రితం నిర్మించిన నివాసాలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి ప్రతి ఇంటికి రూ.వెయ్యి డ్యామేజ్ సూట్ కింద చెల్లించాలని సూచించారు. డ్యామేజ్ సూట్ చెల్లించని ఒక నివాసానికి సీజ్ వేసినట్లు తెలిపారు. మిగిలిన నివాసాల యజమానులు సైతం డ్యామేజ్ సూట్ చెల్లించని క్రమంలో ఇదే తరహాలో సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ ఆలయ ఈవో మారుతీరావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయ సిబ్బంది పీ కృష్ణతేజ, తదితరులున్నారు.

జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ కార్యవర్గం

వేములవాడలో నూతనంగా ఎన్నికైన జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు

వేములవాడ, మార్చి 12: వేములవాడలో బుధవారం జిల్లా ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఇందులో అధ్యక్షులుగా పాతూరి ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగుల నరేందర్, కోశాధికారిగా మంద ఆంజనేయులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాతూరి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకొని ప్రకటిస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులుగా దొంతుల మనోహర్, నర్సింహరాజు, కే రవీందర్‌రెడ్డి, కంకణాల ప్రభాకర్‌రెడ్డి, కుసుమ శంకర్ వ్యవహరించినట్లు తెలిపారు.

సమావేశాలను విజయవంతం చేయాలి

వేములవాడలో సీపీఎం జిల్లా విస్తృతస్థాయి కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

వేములవాడ, మార్చి 12: మార్చి16 నుంచి జిల్లా కేంద్రంలో నిర్వహించే సీపీఎం జిల్లాస్థాయి విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని పార్టీ కార్యదర్శి మూషం రమేశ్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాస్థాయి విస్తృతస్థాయి సమావేశానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హాజరుకానున్నందున అన్ని కార్మికవర్గాల ప్రజలు, కర్షకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎండుతున్న పంటలకు ఎకరానికి రూ.30 వేల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎగమంటి ఎల్లారెడ్డి, విమల, ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, రామంచ అశోక్, చిలుక బాబు, పర్శరాము, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీని సన్మానిస్తున్న కలెక్టర్

కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ అఖిల్ మహాజన్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా

కలెక్టరేట్, మార్చి 12 : ఎస్సీగా విధులు నిర్వర్తించి ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లా ఎస్సీగా బదిలీ అయిన అఖిల్ మహాజన్‌ను బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో శాంతి భద్రతల కోసం చేసిన కృషిని కొనియాడారు. జిల్లాలో పనిచేసిన కాలంలో సహకరించిన అధికారులు, సిబ్బందికి ఎస్సీ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రూప్-2లో సిరిసిల్ల వాసి సత్తా

బుర్ర భువన

తెలంగాణ చౌక్, మార్చి 12: ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-2 ఫలితాల్లో సిరిసిల్ల పట్టణంలోని అశోక్‌నగర్‌కు చెందిన బుర్ర భువన సత్తా చాటింది. ఈ మేరకు 374మార్కులతో రాష్ట్ర వ్యాప్తంగా 363ర్యాంక్‌తో సాధించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్ననాటి నుంచే చదువులో చురుగ్గా ఉన్న భువన పదో తరగతి చొప్పదండిలోని నవోదయ స్కూల్, హన్మకొండలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎన్ఐటీ వరంగల్‌లో బీటెక్ పూర్తి చేసింది. అనంతరం మూడు సంవత్సరాల పాటు అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించి రాజీనామా చేసి, గ్రూప్స్‌కు ప్రిపరేషన్ మొదలుపెట్టింది. ఇటీవల విడుదల చేసిన గ్రూప్-4 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూనే గ్రూప్-1,2కి పరీక్షలకు సన్నద్ధం అయ్యింది. గ్రూప్-1లో కూడా 456 మార్కులు సాధించడం విశేషం. తన కృషికి తన విజయాలకు తల్లిదండ్రుల సహకారంతో పాటు అన్నయ్యల ఆదరణ కూడా ఉందని భువన పేర్కొన్నారు. ఆమెను కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందించారు.

పోతుగల్ యువకుడి ప్రతిభ

రఘు

ముస్తాబాద్ మార్చి 12 : మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన బత్తని రఘు గ్రూప్-2 ఫలితాల్లో సత్తాచాటాడు. పోతుగల్ గ్రామానికి చెందిన బత్తిని అంజాగౌడ్ అండాలు దంపతుల కుమారుడు రఘు చిన్నప్పటిని నుంచి చదువుల్లో ముందు వరుసలో ఉండేవాడు. గతంలో పలు ఉద్యోగాలకు ఎంపికై ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. గీత కార్మిక కుటుంబానికి చెందిన రఘు గ్రూప్ వన్ సాధించాలనే పట్టుదలతో కష్టపడేవాడు. కల్లుగీస్తూ తండ్రి అంజయ్య, బీడీలు చుడుతూ తల్లి అండాలు కుమారుడిని చదివించారు. ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-ఫలితాల్లో 384 మార్కులు సాధించి 189 ర్యాంకు సాధించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

DOCUMENT LOST
I Gorla Komuraiah S/o. G.Agaiah, R/o.Kannapur Vill, Keshavapatnam Mdl Karimnagar. Dt:25/2/25 iam Traveling from Kannapur to Huzurabad on motercycle I Lost my original Regd. Doct No. 371 of 1997. Dated. 12/2/1997 And 2899 of 1988. if found any one plz cont:9704711253

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు

వేములవాడ, మార్చి 12: దళితుల హక్కుల కోసం పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తున్నామని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం వేములవాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నేటి ఆధునిక సమాజంలోనూ దళితుల పట్ల రెండు గ్లాసుల పద్ధతి, రచ్చబండ మీద కూర్చోనివ్వకపోవడం, పట్టణాల్లో అద్దెకు ఇండ్లు ఇవ్వకపోవడం వంటి అనేక రూపాల్లో వివిక్ష కొనసాగుతుందన్నారు. ప్రణయ్ హత్యకేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పు హర్షణీయమన్నారు. సమావేశంలో జాతీయసమితి సభ్యులు బోయిని అశోక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మందా సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా దవాఖానలో పలువురికి శస్త్రచికిత్సలు

వేములవాడ, మార్చి 12: వేములవాడ ఏరియా దవాఖానలో 24 గంటల్లో పలు శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు ఏరియా హాస్పిటల్ సూపరిండెంటెంట్ డాక్టర్ పెంచలయ్య బుధవారం తెలిపారు. 11మంది గర్భిణులకు కాన్పులు నిర్వహించగా ఐదుగురికి సాధారణ కాన్పులు చేశామన్నారు. ఇద్దరికి గర్భసంచులు తొలగించామన్నారు. అలాగే ముగ్గురికి కంటి శస్త్రచికిత్సలు, మరో నలుగురికి సాధారణ వైద్య శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. వేములవాడ ఏరియా దవాఖానలో అందుతున్న వైద్యసేవలను పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించండి

బోయినపల్లి(వేములవాడ), మార్చి 12: ఎల్ఆర్ఎస్‌పై రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించి క్రమబద్ధీకరణకు ప్రోత్సహించాలని జిల్లా పంచాయతీ అధికారి షర్ఫుద్దీన్ అన్నారు. బుధవారం బోయినపల్లి మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశమై మాట్లాడుతూ, మండలంలో మొత్తం 467 దరఖాస్తులు ఉన్నాయని, గ్రామాల వారీగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం 25 శాతం రాయితీ ఇస్తున్న విషయాన్ని అవగాహన కల్పించి మార్చి31వరకే గడువు ఉన్న విషయాన్ని కూడా ఎప్పటికప్పుడు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఆయన తెలిపారు.

వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటున్నం

సిరిసిల్ల టౌన్, మార్చి 12: సెస్ చైర్మన్ చిక్కాల రామారావుపై అనుకోకుండా చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నామని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, కంసాల మల్లేశం అన్నారు. ఈ మేరకు బుధవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాము మాట్లాడుతున్న సమయంలో ఆవేదన, ఆవేశంలో చిక్కాల రామారావు పేరును ప్రస్తావించామని, సదరు వ్యాఖ్యలను తాము వెనక్కి తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి కల్యాణం

చందుర్తి,మార్చి 12: చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారిని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగంకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మేకల ఎల్లయ్య, చిలుక అంజిబాబు తదితరులు దర్శించుకున్నారు.

ఎస్సీ వర్గకరణ చేపట్టాలని నిరసన

రుద్రంగిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్సీ వర్గకరణ చేపట్టాలని నిరసన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రుద్రంగి, మార్చి 12: ఎస్సీ వర్గకరణ చేపట్టాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ, ఎస్సీ వర్గకరణ పూర్తయ్యే వరకు గ్రూప్1, 2, 3 ఫలితాలు నిలుపుదల చేయాలన్నారు. ఏబీసీడీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నుంచి వెలువడిన తీర్పును గౌరవిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఏబీసీడీ వర్గీకరణ సాధించే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె లింగం, సభ్యులు వడ్లూరి పర్శయ్య, దాసరి గంగారాజం, బాబు, మురళి, పెద్దులు, దాసు, గంగరాజం, రమేశ్, ప్రసాద్, గంగారెడ్డి, తిరుపతి, మల్లయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు

గంభీరావుపేట: పోలీస్ స్టేషన్‌లో కోళ్లమద్ది మాజీ సర్పంచ్ కేశవరావు

ముస్తాబాద్ : పోలీస్ స్టేషన్‌లో జిల్లా సర్పంచుల ఫోరం జేఏసీ కార్యదర్శి ఎల్లం

గంభీరావుపేట, మార్చి 12: మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులను బుధవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గ్రామాల్లో అభివృద్ధి చేసిన ఆయా పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు పిలుపునివ్వడంతో కొందరిని హౌస్ అరెస్టు చేశారు.

చందుర్తి,మార్చి12: చందుర్తి పోలీసులు బుధవారం తెల్లవారుజామున మాజీ సర్పంచులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు అదుపులో ఉంచుకొని వదిలిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు దుమ్మ అంజయ్య మాట్లాడుతూ, మాజీ సర్పంచుల పెండింగు బిల్లులును కక్షసాధింపుతో ఇవ్వడం లేదన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్, వీఆర్ఏల వారసులు పురుషోత్తం, శ్రీనివాస్ ఉన్నారు.

ముస్తాబాద్, మార్చి 12 : ఐదు సంవత్సరాలు అభివృద్ధి పనులు చేసి బిల్లుల కోసం ప్ర భుత్వానికి విన్నవించడానికి వెళదాం అనుకున్న మాజీ సర్పంచులను అడ్డుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించడం అప్రాజాస్వామ్యమని సర్పంచుల ఫోరం జేఏసీ ప్రధాన కార్యదర్శి ఎల్లం తెలిపారు. పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి సాయంత్రం వదలి పెట్టారని ఆయన తెలిపారు.

చందుర్తి : పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు, వీఆర్ఏలు

ఆర్బీ ఐ పేమెంట్స్‌పై విద్యార్థులకు అవగాహన

ఇల్లంతకుంట, మార్చి 12 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఆర్బీఐ పేమెంట్స్‌పై ఇల్లంతకుంట బ్యాంకు మేనేజర్ రమేశ్ యాదవ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిజిటల్ చెల్లింపుల ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలను ప్రజలు సులభంగా, వేగంగా నిర్వహించుకోవచ్చన్నారు. విద్యార్థులు సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత, బ్యాంకు ఎస్ఎంబీ లక్ష్మీనారాయణతోపాటు బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ

ఇల్లంతకుంట, మార్చి 12 : రేపాక ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రోండ్ల ఉర్మిళ బుధవారం పరీక్షా ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు ఇష్టపడి చదివి 10 జీపీఏ సాధించాలని సూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ లీల, ఉపాధ్యాయులు వీరారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, ఎండీ అబ్రార్ హైమద్, మల్లికార్జున్, మాధవి, సుజాత, పూజ, మల్లయ్యతోపాటు విద్యార్థులున్నారు.

ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం



రుద్రంగిలో పొలాన్ని పరిశీస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

రుద్